# 29వ పుష్పము

29. ఓం శ్రీ సాయి - షిర్డీ సాయి అభేదశక్త్యావతారాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు

షిర్డీ సాయికిని, పర్తిసాయికిని భేదమేమియులేదు. ఇద్దరుకు మహిమలు, శక్తులు జన్మతో వున్నాయి. షిర్డీ సాయికి పూజ చేసినా నాకే చెందుతుంది అన్నారు స్వామి. మహిమలయందుగాని, మాటలయందుగాని తేడా ఏమీ లేదు. భక్తులకిచ్చు వాగ్దానాలు ఒక్కటే. భక్తులకిచ్చు వాగ్దానాలు నెరవేర్చడంలో యిద్దరి ఫక్కి ఒక్కటే. నామాలలో సాయిబాబ అనేది ఒక్కటే. కొంతమంది భక్తులు, పర్తిబాబాకు "సత్య" అనే చక్కటి పదమును కలిపితే "సత్యసాయిబాబా" అయినారు. షిర్డీనుంచి వచ్చిన భక్తుల నమ్మకానికి, స్వామి షిర్డీ రూపంలో దర్శనమిచ్చారు. పెద్ద బొట్టు అనే స్త్రీ షిర్డీ సాయి భక్తురాలు. ఆమె హరికథలు చెప్పకొనేది. ఒకరోజు ఉరవకొండలో హరికథ చెప్పటం తటస్థించింది. హరికథ అనంతరము ఆమె హైస్కూలులో పనిచేస్తున్న శ్రీ శేషమరాజు యింటికి వెళ్లినది. స్వామి చిన్నవాడు, అన్నగారింట్లో ఉండి చదువుకుంటున్నాడు. పెద్దబొట్టు వచ్చిన సమయమున స్వామి అరుగుమీద కూర్చున్నారు. ఆమె స్వామిని చూసి లోపలకు వెళ్ళుతూ వుండగా "గోరి నన్ను మరచినావా? నేను మరల వస్తానని అప్పడు చెప్పలేదా?" అనగానే, ఆమె స్వామి కాళ్లమీద పడి ఏడ్చింది. షిర్డీసాయి ఆమెను గోరీ అని పిలిచేవాడు. ఈ నాడు స్వామి ఆమెను గోరి అని పిలిచాడు. ఈ విషయం ఎవ్వరికీ చెప్పవద్దన్నారు స్వామి. అట్టి షిర్డీ సాయి అభేద శక్త్యావతారమునకు నమస్కారములు.

2) వాణి స్వరూపుడు - అరిషడ్వర్గాలు

యుద్ధంలో ఉపయోగించే కత్తి, కటారులకు ఆయుధపూజ అనే పేరుతో పూజలు చేస్తాము. అదేవిధముగా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు అనే అరిషడ్వర్గాలకు కూడా పూజలు చేయాలి. కామాన్ని పరమాత్మ వైపుకు మళ్లించాలి. అరిషడ్వార్గాలు ఉండే తీరాలి. భగవంతునిపై మోహము, పరమాత్మ ప్రాప్తి కోసము తీవ్రమైన ఆశ, ఆధ్యాత్మిక మార్గ విముఖతత్వముపై ద్వేషము. అట్లు ఈ అరిషడ్వర్గాలన్నిటిని భగవంతుని పరంగా సమన్వయము చేసుకుంటే, చెడుపురాదు.

దివ్య ప్రకటన (Cont): ఈ సమావేశము, పవిత్రములైన, మూడు పాయల సంగమము, ఆత్మవిద్య, నిజమైన జీవితాన్ని గడపటానికి, ఇది ఒక సత్సంగము. ఇందులో అనేక జాతులు, మతాలు ఉన్నాయి. ఈ కలియుగంలో భగవంతుని యొక్క నామ సంకీర్తన ఒక్కటే మార్గము. ఆ పరమేశ్వరుని చేరుటకు. భగవంతుని నామ స్మరణ వలన ఆయన అనుగ్రహం సంపాదించ వచ్చును. మీరాబాయి, భగవంతుని నామమును, తన పెదవులపై నాట్యము చేస్తూండగా, గ్లాసుడు విషమును త్రాగింది. అది అమృతంగా మారింది.

3) సకలతత్త్వ బోధకుడు, సృష్టి, సంకల్ప స్వరూపం

సంకల్పము ద్వారానే మనస్సు ఏర్పడుతుంది. సంకల్పాలు "నేను" అనే అహం ప్రభావము నుండి వస్తున్నవి. ఆత్మ, అహం, మనస్సు ఈ మూడు సన్నిహిత సంబంధ బాంధవ్యముతో గూడినవి. సమాన పోలికలు గల సంకల్పాలు, పరస్పరం ఆకర్షిస్తాయి. ఉదాహరణకు కాకుల గుంపు ప్రత్యేకంగా పోతుందేగాని, కొంగల గుంపులో చేరదు. అదేవిధంగా అడవి దున్నలు, ఏనుగులతో, ఏనుగులు అడవి దున్నలతో చేరువు. ఈ రెంటిలోను జింకలు చేరవు. ఇది యంతయు సమాన పోలికలు గల సంకల్పాల ప్రభావమే. మానవుని సంకల్ప వికల్పాలు చాలా విచిత్రంగా వుంటాయి. సృష్టంతా సంకల్ప స్వరూపమనే చెప్పవచ్చు. కన్ను చిన్నది, ఎంతో పెద్దదైన ప్రపంచాన్ని చూడకల్గుతోంది. అంత దృష్టితో చూడబడినప్పడు, సంకల్ప ప్రభావము వలన, మనస్సు కాంతి వలన, ఇంద్రియాల చేత పని చేయిస్తున్నదని గ్రహింపవలయును. ఎట్టి సంకల్పాలో, అటువంటి ఫలితాలు. అందుచేత సత్సంకల్పాలు

వృద్ధి చేసుకోవాలి. దుష్ట సంకల్పాలు ధరించకూడదు. వీటి వలన యితరులకు ఎంత హాని చేస్తాయో, అంతకు నూరు రెట్ల హాని మనకు చేస్తాయి. ఈ సంకల్ప రహస్యం గుర్తించి తీరాలి. కౌరవులు, పాండవులను హింసించ డానికి అనేక దుష్ట సంకల్పాలు చేశారు. అవి పాండవులను బాధించాయి. అంతకంటే ఎక్కువగా కౌరవులనే హింసించాయి. సత్సంకల్పాలు అయితే తనకు, యితరులకు కూడా మేలు చేస్తాయి. సృష్టి రహస్యం ఇంతే.

4) జ్ఞాన స్వరూపుడు - ఐతరోపనిషత్తు (1-1)

ఉ॥మం॥ ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ । నాన్యత్కించ్ఞ నిమిషత్ ।
స ఈక్షత లోకాన్ను సీజాఇతి । స ఇమాల్లోకాన సృజత ॥

తా॥ సృష్టికి పూర్వము, ఇది యావత్తు ఒక్కడైన పరమాత్మలో వుండెను. ఆ పరమాత్మ కన్నా వేరేదేయు లేకుండెను. ఆ సాయి పరమేశ్వరుడు సృష్టి చేయ సంకల్పించెను.

ఉ॥మం॥ తైత్తిరీయోపనిషత్ (బ్రహ్మపల్లి - 7-11)
అసద్వా ఇదమగ్ర ఆసీత్ । తతోవైన దజాయత ।
తదాత్మానం స్వయమకురుత ॥

తా॥ ఈ స్థూల రూపమగు, చేతనా చేతన జగత్తు సృష్టికి పూర్వము అవ్యక్తముగా అనగా నామ రూపములు లేక బ్రహ్మములో యుండెను. ఆ పరమాత్మ నుండియే (ఆయన సంకల్పముచేత) ఈ వ్యక్తమైన ప్రపంచము పుట్టెను. పరమాత్మ సాయి పరమేశ్వర స్వరూపము. తన నుండియే ఈ సృష్టి చేసెను.

ఉ॥మం॥ సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవా ద్వితీయం (ఛాం.ఉ. 6-2-1)

తా॥ నామ రూప క్రియల యొక్క భేదముచే అనేక విధములుగా, భిన్నమై ప్రత్యక్షాది ప్రమాణ విషయముగా స్ఫురించుచుండెడి, భూత వికార రూపమైన ప్రపంచమంతయును, సృష్టికి పూర్వకాలమున భేదములేక, సర్వ వ్యాపకమై యుండెడి, నిర్వికార, అనంగ, చిద్రూప, అఖండైక రసమై యున్నందున, అబాధితమై యుండెడి, అధిష్ఠాన సత్తామాత్ర స్వరూపముగానే యున్నది.

ఉ॥మం॥ తదైక్షత బహూస్యాం ప్రజా యేయేతి ॥ (ఛాం.ఉ. 6-2-3)

తా॥ జగత్కారణమైయుండెడి, అధిష్ఠాన సత్తామాత్ర స్వరూపమునకు భిన్న వస్తువు లేకుండుట సాధింపబడు చున్నది. సృష్టికి పూర్వము, నామరూప క్రియా కల్పిత భేదము లేక, అఖండైక రస స్వరూపమై యుండెడి, నిర్వి కారానంగ చిన్మాత్రాధిష్ఠాన సత్తా స్వరూపము స్వకీయ మాయా శక్తిచే, నామ, రూప, క్రియా భేదములతో బహువిధమై యుండెడి ప్రపంచ రూపముగా పరిణమించవలయుననియు సమిష్టి వ్యష్ట్యాత్మమైన చరాచర సంస్థాన భేదముతో వ్యక్తీభవించవలెననియు, వీక్షణ పూర్వకముగా సంకల్పించెను.

5) స్వరూపుడు :

ప్రేమ స్వరూపులారా! భగవంతుని ప్రధానమైన స్వరూపము ప్రేమయే. భగవంతుని స్వరూపము సత్యమే । అది పరమాణువుల కంటె కూడా అతి సూక్ష్మంగా వుంటుంది. సైంటిస్టులు,
Atom అతిసూక్ష్మమైన దానివిగా భావిస్తున్నారు. అన్నిటికంటె అతి సూక్ష్మమైనది సత్యము. సత్యమే సర్వత్రా వ్యాపించి యున్నది. అందరి యందుండిన ఏకత్వమే దైవత్వం. ప్రతి వ్యక్తియందు ప్రేమ, సత్యము నిండి వుంటుంది. ప్రేమ లేని మానవుడు కానరాడు. ఈ ప్రేమను వివిధ మార్గములలో ప్రవేశపెట్టవచ్చును. గాని, ప్రేమ మాత్రము ఒక్కటే. ఆ ప్రేమయే దైవం. ఆ ప్రేమకు విరుద్ధమైన మార్గము అనుసరించవచ్చు. త్రివేండ్రంలో స్వామి ఉపన్యసిస్తూ వుంటే లైట్లు పోయినాయి. స్వామి లైట్లకు ఆజ్ఞాపించగా వచ్చినాయి. కాని పట్టణమంతా చీకటి మయం. స్వామి శంకరి అను ఆడపిల్లకు టైఫాయిడ్ జ్వరముతో బాధపడుతూ వుంటే వచ్చి విభూతి ముఖానికి పూశారు. జ్వరం తగ్గి మామూలు మనిషిగా త్వరలో కోలుకుంది.

6) సర్వజన ప్రియుడు :

మాధవ సేవలో మానవుడు (శ్రీ డి.వి.కృష్ణారావు)

ఒక సందర్భంలో స్వామి తన అవతార తత్త్వమును వివరిస్తూ ఇట్లా అన్నారు, "మానవాళి తనయందు సన్నిహిత సంబంధములు ఏర్పరచుకునేటందులకు అవతారము కూడా సహజ మానవ పద్ధతులలో సంచరించును, మానవుడు హెచ్చు స్థాయిని అందుకొనుటకు వీలుగా అవతారము, ప్రతి మానవ శిఖరములను అధిరోహించును" మానవుడు తగు సాధనతో మాధవుడు కాగలడు. అను సత్యమును నిర్ధారించుటకే, మానవ తగు సాధనతో మాధవుడు కాగలడు. అను సత్యమును నిర్ధారించుటకే, మానవ రూపంలోనున్న మాధవుడు, మానవాతీత దివ్య శక్తులను, సందర్భోచితంగా ప్రదర్శించును. అవతార పురుషులకు మానవాభ్యుదయము ముఖ్యముగాని, తన దివ్యత్వము ప్రకటించుట ముఖ్యముగాదు. అందువలననే కృష్ణుడు అర్జునునకు "ఉద్ధరే దాత్మనా తానాం" ఎవ్వరికి వారే వుద్ధరించుకోవాలని బోధించెను. ఆ పరిణామమునకు అవతార పురుషునిలో గల ఆదర్శ మానవత్వమే తోడ్పడగలదు. మాధవ లీలలు మానవుని విశ్వాసమును, సంకల్పమును ధృడపరచును.

7) భజన ప్రియుడు

సంకీర్తన అనే భక్తి పాశంతో కట్టి, నాలుక అనే గూటానికి బిగించి వేస్తే అక్కడ నిలిచిపోతాడు. సంయక్ కీర్తనం - సంకీర్తనము. వందల మంది ఒక్కతూరి పాడితే వాతావరణము ఎంత పరిశుభ్రమైపోతుంది! ఈనాడు వాతావరణమంతా, చెడ్డ శబ్దాలతో, చెడ్డ మాటలతో నిండిపోయింది. దానినే మనము పీల్చుకుంటున్నాము. అందుకే చెడ్డ ఆలోచనలన్నీ వస్తున్నాయి. పవిత్రమైన నామాన్ని పాడితే, అది వాతావరణాన్ని పరిశుద్ధం చేస్తుంది. పవిత్రమైన గాలిని పీల్చుకోవడం వలన, పవిత్రమైన భావాలే మనకు వస్తాయి.

భజన :

హే రాం। భగవాన్। హే కరుణాసింధు రాం।
హే దీనబంధు సాయి రాం ॥హే॥
భక్త ప్రేమియో । కరుణాకరో ।
కృపాకరో । రఘురాం ।
హే జానకి జీవన రాం ।
హే పర్తిపురీశ్వర రాం
హే దీనబంధు సాయిరాం ॥ ॥హే॥

8) వేదాంతవేద్యుడు అన్నపూర్ణోపనిషత్తు (5వ అధ్యాయము)

ఉ॥మం॥ అనేనకోహమజరో । విరాగశ్శాన్తవాసనః ।
నిరంశోస్మి చిదాకాశ । మితిమత్వా న శోచతి ॥

తా॥ నేను ఆసక్తి లేనివాడను, జర లేనివాడను, ఆశ లేనివాడను, వాసనలేని వాడను, అంశము లేనివాడను, చిదాకాశమైన వాడను, అని ఎరింగి
దుఃఖించుట లేదు.

ఉ॥మం॥ అహం మత్వావిరహిత॥ శుద్ధో బుద్ధో జరామరః ।
శాంత వమన మాధాన । ఇతి మత్వా న శోచతి ॥

తా॥ అహంకారము లేనివాడను, శుద్ధుడను, జ్ఞానిని, జననము లేనివాడను, మరణము లేనివాడను, శాంతుడను, శమముగలవాడను. అంతటా సమముగా ప్రకాశించేవాడను, అని ఎరింగినచో దుఃఖించుట యుండదు.

ఉ॥మం॥ తృణాగ్రేష్వం బరే భానే । నగనాగా మరేషు చ ।
యస్తిష్ఠతి తదేవాహ । మితిమత్వా న శోచతి ॥

తా॥ తృణముల కొనలలోను, ఆకాశమునందును, సూర్యుని యందును, మనుష్యుల లోను, నాగములోను, దేవతలలోను, ఎవ్వడున్నాడో అతడేనని ఎరింగిన దుఃఖించుట వుండదు.

ఉ॥మం॥ భావానాం సర్వభావేభ్య । సముస్సృజ్య సముత్థితః ।
అవశిష్టం పరంబ్రహ్మ । కేవలోస్మీతి భావయ ॥

తా॥ సకల వస్తువుల నుండియు, భావనను విడచి, బయటపడి, మిగులునది ఏదికలదో అట్టి కేవలమైన, బ్రహ్మమే నేనని భావింపుము.

ఉ॥మం॥ మావభగ్రాహ్య భావాత్మా । గ్రాహ్యకాత్మాచ, మాభవ ।
భానామభిలాత్యక్త్వ । యచ్ఛిష్టం తన్మయో భవ ॥

తా॥ సకల భావములను త్రోసి, మించునది ఏదిగలదో, అట్టి స్వరూపము అగుము.

## ఓం తత్సత్